# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

గురువారం 27, ఏప్రిల్ 2023 8 పేజీలు


## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



పల్లె ప్రకృతివనంను పరిశీలిస్తున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2 లో..

**పెంబి, ప్రభాతవార్త :** పెంబి మండలంలో బుధవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పర్యటించారు. పల్లె ప్రకృతి నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. మండలంలోని నాగపూర్, మందపెల్లి, పంబి గ్రామాల్లో పల్లె ప్రకృతివనం, నర్సరీ, డంపింగ్‌యార్డులను పరిశీలించారు.



## జిల్లాలో దెబ్బతిన్న పంటలకు పంట నష్టపరిహారం

# అందిస్తాం

2 లో..

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి
- పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి
- నచ్చన్ ఎల్లాపూర్‌లో అకాల వర్షానికి నష్టపోయిన పంటల పరిశీలన
- పల్లె ప్రకృతి వనం, నర్సరీ, శేగ్రిగేషన్ షెడ్స్‌ల సందర్శన

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో దెబ్బతిన్న పంటలను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికా రులతో కలిసి పరిశీలించారు.

## ఆర్‌డిఓ కార్యాలయం కేంద్రంగా....

# అవినీతి దందా

2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** జిల్లాలో రేషన్ డీలర్ల ఎంపికలో అవినీతి కంపు కొడుతుంది. సర్కారు జీతాలు సరిపోవడం లేదో, తెలంగాణ సర్కారు సమయానికి వేతనాలు ఇవ్వడం లేదోకాని లక్షల జీతాలు తీసుకుంటున్న అధి కారులు సైతం లంచాలకు ఆశ పడుతున్నారు. అధికార పార్టీలోని కొందరు, క్రింది స్థాయి నాయకులు రేషన్ డీలర్ల ఎంపికలో లాబియింగు చేస్తున్నట్లు సమా చారం.



- రేషన్ డీలర్ల ఎంపికలో అధికారులు చేతివాటం
- చక్రం తిప్పుతున్న అధికార పార్టీ లీడర్లు, అంగట్లో సరుకుగా మారిన డీలర్ల ఎంపిక
- లక్ష నుంచి లక్ష పదిహేను వేలుగా డిమాండ్
- రాత పరీక్షల్లో మార్కులు సాధించినా, పైసలు ఇచ్చినోళ్లకే ప్రాధాన్యత
- కాసుల కోసం అవినీతికి సహకరిస్తున్న అధికారులు
- రేషన్ డీలర్లు వివరాలు ఇవ్వడానికి నిరాకరించిన ఆర్డీవో

2 లో..

## రైతుల సంక్షేమమే

# ప్రభుత్వ ధ్యేయం

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

**సారంగాపూర్, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆలూర్ గ్రామంలో పీఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశంలో మాట్లా డారు.



మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

## ఓటర్ల జాబితా స్పష్టంగా

# రూపొందించాలి

8లో...

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సంయుక్త ఎన్నికల అధికారి రవికిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎఫ్ఎల్‌సి, పిఈటి తొలగింపు, ఓటరు గుర్తింపు కార్డుల జారీ, జాబితా రూపకల్పన పైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు నిర్దేశించిన ప్రొఫార్మాలో భారత ఎన్నికల సంఘు నిబంధనల మేరకు ప్రతిపాదనలను రూపొందించి త్వరగా అందజేయాలని తెలిపారు.

## ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ శుద్ధ జలం

# అందించేందుకు చర్యలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతీ ఇంటికి శుద్ధ జలం అందే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.



... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

2 లో..

# ఆర్‌డిఓ కార్యాలయం కేంద్రంగా అవినీతి దందా

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** డీలర్‌గా ఎంపిక అవడం కోసం ఒక్కొక్కరి వద్దనుండి లక్ష నుండి లక్షపదిహేను వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఒకరికి తెలియకుండా మరొకరి దగ్గర తమకే డీలర్‌షిప్ ఇప్పిస్తామంటూ కొందరు నాయకులు రెండు నుంచి ఎక్కువ మంది దగ్గర డబ్బులు తీసుకొని పైరవీలు చేశారట. ఇది కాస్త బయటపడడంతో దండేపల్లి, భీమారం లాంటి మరికొన్ని మండలాలోని రేషన్ డీలర్ల ఆశావాహులు జరిగిన మోసంపై నిప్పుల కొలిమిలా మండిపోతున్నారు. నేడో రేపో అధికారికంగా డీలర్లను ప్రకటించిన తర్వాత మూకుమ్మడిగా ఆర్‌డివో కార్యాలయాన్ని ముట్టడించాలని బాధితులు నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**-రాత పరీక్షలు నామమాత్రమే?**

నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించాలని భావించిన తెలంగాణ సర్కారు యువతను ప్రోత్సహిస్తూ రాత పరీక్షల ఆధారంగా రేషన్ డీలర్లను నియమించాలని భావించారు. అయితే రేషన్ డీలర్ల ఎంపికలో కీలకమైన రాత పరీక్ష నామ మాత్రమేనని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థానిక ఎమ్మెల్యే లేదా అధికార పార్టీ నాయకుల అండదండలు కలిగిన వారికి, లేదా డబ్బులు లంచంగా ఇచ్చుకునే వారికి రేషన్ డీలరుగా ఎంపిక చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పలు మండలాలలో అనధి కారికంగా



జరిపిన ఈ లాబియింగ్ బయటకు పొక్కడంతో సదరు నాయకులు బాధితులకు సంధి చేసుకుని విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పడ్డట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే ఆర్‌డివో కార్యాలంలో పనిచేస్తున్న కింది స్థాయి అధికారులు కొందరు డీలర్ల ఎంపికలో చక్రం తింపుతున్నారట. పరీక్షలోల ప్రతిభ కనబరిచిన, పైసలు ఇచ్చిన వారికే ఎక్కువ మార్కులు వచ్చాయని, మార్కుల జాబితాలో వారి పేర్లు ముందు వరుసలో ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

**-లోపించిన పారదర్శకత..**

ప్రభుత్వం చేపట్టే ప్రతి పని ప్రజలకు జవాబుదారీగా ఉండాలి, అవినీతి అక్రమాలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలి, రేషన్ డీలర్ల ఎంపికలో పాటించిన నిబంధనలు, ఎంపిక చేసిన విధానం, ఆయా కార్యాలయాల గోడలకు అంటించాలి సమాచారం అడిగిన పౌరులకు పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వడమే కాకుండా అను మానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత అధి కారులదే. అయితే ప్రశ్నించే వారిని శత్రువులా చూడడం సమాచారం అడిగితే పట్టించుకోకుండా

**(జిల్లాలో రేషన్ షాపుల డీలర్ల ఎంపికలో రాజకీయ జోక్యం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక్కో రేషన్ షాపుకు లక్ష నుండి లక్ష పదిహేను వేల వరకు డిమాండ్ పలుకుతున్నట్లు సమాచారం. అధికార పార్టీలోనే కొందరు లాబియింగు చేస్తుంటే ఆర్డీవో కార్యాలయంలోని అధికారులు కొందరు సహకరిస్తున్నారట! రాత పరీక్షల్లో మార్కులు సాధించినా, కాసులు ఇచ్చుకున్నోడికే ప్రాధాన్యత)**

పోవ డమే కాకుండా, మీతో ఏమవుతుందో అదే చేసుకోండి అనే విధంగా అధికారులు ప్రవర్తించడం దుర్మార్గమే అవుతుంది. ఇలాంటి వారు ప్రభుత్వ ఉద్యోగాలు వదిలి ప్రైవేట్ వ్యాపారాలు పెట్టుకోవాలని సమాచార హక్కు చట్టంలో సమాచారం పొందడంలో ఇబ్బందులను ఎదుర్కొన్న బాధితులు పేర్కొంటున్నారు.

**-పారదర్శకంగా ఎంపిక చేసాం..**

జిల్లాలో ఈ మధ్యకాలంలో జరిగిన రేషన్ డీలర్ల ఎంపికలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను మంచిర్యాల ఆర్డీవో వేణు ఖండించారు. ప్రభుత్వ నిబధనల మేరకే రేషన్ డీలర్లను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే రేషన్ డీలర్లకు సంబంధించిన వివరాలు, ఎంపికైన రేషన్ డీలర్ల సమాచారాన్ని ఇవ్వమని ప్రభాతవార్త కోరగా ఆ విషయాన్ని దాటవేశారు. ముందుగా సమాచారం ఇస్తానన్న ఆర్‌డివో ఆ తర్వాత సమాచార హక్కు చట్టం ద్వారా మాత్రమే మీకు సమాచారం ఇస్తానని అనడం కోసం మెరుపు...

## జిల్లాలో దెబ్బతిన్న పంటలకు
# పంటనష్టపరిహారం అందిస్తాం

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** 29 ఎకరాలలో గల మామిడి తోట, లింగాపూర్ గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించిన కలెక్టర్ పంటనష్టాన్ని అంచనావేసి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం నిబంధనలకు లోబడి నష్టపరిహారం చెల్లింపునకు కృషిచేస్తామన్నారు. అనతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేశారు. సెరీకల్చర్‌షెడ్, పరిసర ప్రాంతాలను సందర్శించి ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటాలని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. లింగాపూర్‌లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కేంద్రంను పరిశీలించి కంటి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. నాగాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో పాటలు పాడించారు. అంగన్‌వాడీ కిచెన్‌గార్డెన్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పెంబి మండలంలోని హరితవనం, శేగ్రీగేషన్ షెడ్లు, నర్సరీలను సందర్శించి ప్రతీరోజు మొక్కలకు నీరందించాలని వాటిని సంరక్షించాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఎంఆర్‌వో చిన్నయ్య, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్, సర్పంచ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

పెంబి, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** అనంతరం నాగపూర్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులతో పాటు పాటలు పాడించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కలకఉ నీరు అందించాలని అన్నారు. పారిశుద్యానికి స్వచ్చతకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామంలో పరిశుభ్రతనఉ కాపాడేందుకు సర్పంచ్‌లు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపిడివో సుధాకర్ రెడ్డి, ఎంపిఓ రత్నాకర్‌రావు, ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు సునీత, శ్రీనివాస్, సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే
# ప్రభుత్వ ధ్యేయం

సారంగాపూర్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతుభీమా, రైతులకఉ 24 గంటల ఉచిత విద్యుత్‌తోపాటు మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, స్వర్ణ వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. రైతులు పండించిన వరిధాన్యానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లనే ధాన్యాన్ని ప్రభుత్వం విక్రయించి మొదటి రకం రూ.2060, రెండవ రకంకు రూ.2040 ప్రభుత్వ మద్దతు ధర కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, ఎంపిపి మహిపాల్‌రెడ్డి, సొసైటి చైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి అడెల్లి చైర్మెన్ చందు, ఏఎంసి చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మెన్ లక్ష్మినారాయణ, వైస్ ఎంపిపి పథాని రాధ, గ్రామ సర్పంచ్ దండు రాధ, మండల బీఆర్‌ఎస్ కన్వీనర్ మాధవరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత పోస్టులు చేసిన వారిపై కాంగ్రెస్ ఫిర్యాదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబుపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ జనరల్ సెక్రటరి రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, మామిడి శేఖర్‌రెడ్డి, ఇప్పపెల్లి గణేష్‌గౌడ్, మొగిలి రాజేంధర్, పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ శుద్ధ జలం
# అందించేందుకు చర్యలు

ఆసిఫాబాద్ ప్రతినిధి ,ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందించడంపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధ జలాన్ని అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, సిర్పూర్ (టి), లింగాపూర్, తిర్యాణి మండలాలలో వేసవికలాం దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి లేకుండా రైతు వేదికలకు మిషన్ భగీరథ నీరు నీటి పైపల్‌లైన్ ద్వారా నల్లా కనెక్షన్ అందించాలని, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు మిషన్ భగీరథ నీరు అందే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. వైకుంఠదామాలలో బోర్డు వేయించాలని, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో వేసవికాలంలో ప్రజలు తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ అందించిత్రాగునీరు సరఫరా చేయాలని , చిన్న మరమ్మతులు అవసరమైన ప్రాంతంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మండలాలలో ప్రతీ 4వ శనివారం ఏర్పాటు చేసే ఏర్పాటు చేసే సమావేశంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు హాజరై మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యలను పరిష్కరించే విధంగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ, డీఈలు, ఏఈలు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన చాడ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో బుధవారం పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు పేకాట కేంద్రంపై దాడి చేసి 6గురు వ్యక్తులతో పాటు 79,050 నగదు, ఆరు మొబైల్స్‌తో పాటు మూడు బైక్‌లను స్వాధీన పరచుకుని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఆకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు, ఆకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకో వాలని కా ంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. బుధవారం మండలం లోని రాఘవపేటలో పంట నష్టపోయిన రైతులను జువ్వాడి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన నత్తి రాము, నత్తి లక్ష్మణ్ రైతుల యొక్క వరిధాన్యాన్ని తొమ్మిది రోజుల క్రితం కల్లానికి తీసుకరాగ...తొమ్మిరోజులు గడిచిన ప్రభుత్వం అసమర్ధత వల్ల త్వరితగతిన కొనుగోల్లు చేప్టకపోవడంతో ఆకాల వర్షాలకు వరిధన్యాం 80 నుంచి 90 క్వింటాళ్ళ వరకు వరద ధాటికి కోట్టుకుపోవడం జరిగిందని తెలిపారు. ఎంతో కష్టపడి శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న పాట్లను చూసి ప్రభుత్వం బాధ్యత వహించి యుద్ద ప్రతిపాదికన నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రూ.20వేలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళుతెరిచి ఎటువంటి సాకులు లేకుండా ధాన్యం కొనుగోల్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట సంతోష్, రమేష్, నత్తి శేఖర్, కొక్కు హరీష్, అడుప రమేష్, ఆకుల నడ్పిరెడ్డి, ఇప్ప లచ్చన్న, కెలెటి రమేష్, నసీర్, రైతులు పాల్గొన్నారు.

# కరోనా కంటే డేంజర్ వైరస్ కేసీఆరే

## - కేసీఆర్ వైరస్ విరుగుడుకు ఔషధం బీజేపీనే
## - బీజేపీ నాయకులు పవార్ రామారావు పటేల్




నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : కరోనా కంటే డేంజర్ వైరస్ కేసీఆరే అని ముధోల్ అసెంబ్లీ బీజేపీ నాయకులు పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం రోజు కుంటాల మండల కేంద్రంలో భారతీ జనతాపార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి కార్యక్రమం ముధోల్ అసెంబ్లీ బీజేపీ నాయకులు పవార్‌రామారావు పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు పటేల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో నిర్మల్ జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు భారతీయ జనతాపార్టీ విజయ ఢంకా మోగుతుందని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బండి సంజయ్ అన్న నేతృత్వంలో భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడబోతుందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువత కోసం లక్ష ఉద్యోగాల కల్పనయే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. రెండు దఫాలుగా టీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా రైతులు, యువకులు, దళితులు, ఉద్యోగ సంఘాలు, కార్మికులు అందరూ కూడా మోసపోయారని, అందరికి కూడా మోసం చేశాడని, ఇకపై ఈ మోసాలకు అడ్డుకట్ట వేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి అన్ని వర్గాల సంతోషం కోసం కృషిచేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కుంటాల మండల కేంద్రంలో ఇంత వరకు ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ పంపిణీ జరుగలేదని, దళిత సోదరులకు ఒక్కరికి కూడా దళితబంధు ఇవ్వలేదన్నారు. కుంటాల మండల కేంద్రంలో ధరణి సమస్యతో చాలా మంది రైతులు రైతుబంధు, రైతుబీమా కోల్పోతున్న కూడా స్థానిక ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. పైనుంచి ఆత్మీయ సమ్మేళనాలంటూ రైతుల ఆత్మలు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణులతో వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వానికి త్వరలోనే బుద్దిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని, ఇప్పటికైనా రైతులు దళితులు, యువత మీరంతా ఏకమై కేసీఆర్‌పైన స్థానిక ఎమ్మెల్యేపైన ఓటు అనే అస్త్రంతో యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ముద్గల్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ రామ్ చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటుచేస్తుందని వెల్లడించారు. ప్రతీ ఒక్కరు సమగ్ర కంటి పరీక్షలను చేసుకోవాలని సూచించారు. పరీక్షలు చేసుకున్న రోగులకు మందులతో పాటు ఉచితంగా అద్దాలను సైతం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆయేషా, ఎంపిటిసి ఆత్మ స్వరూప్, ఉప సర్పంచ్ ప్రవీణ్, డీఈవో సాయినాథ్, ఏఎన్ఎం స్పందన, ఆప్తమాలజిస్ట్ చెరుకు రాజ్యం, వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్య పాదయాత్రకు తరలిరండి

నిర్మల్, ప్రభాతవార్త :



హైదరాబాద్ రాజధాని కేంద్రంలో ఈనెల 30న తలపెట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీఎస్పీ నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ రవీంధర్ మహారాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం జనాభా ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలు భారత రాజ్యాంగ ఆత్మను అర్థం చేసుకుని ఈ సమాజంలో సమాజ వాటాకై డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఏడుశాతం ఉన్న అగ్రకులాలు రాజకీయ అధికారం చేపట్టి సమాజంలో అన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజకీయ చైతన్యవంతులైతే తప్పా తమ వారసత్వానికి సమాజంలో వాటా సాధించలేరని అన్నారు. అగ్రకులాలు ప్రత్యామ్నాయ రాజకీయ పోరాటాలతో ఒకదొర పోయి మరో దొరనే కూర్చోబెట్టి ఈ రాజకీయాలను బీసీ, ఎస్సీ,ఎస్టీలు పసిగట్టాలంటే డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీణ్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, సుధాకర్ మహారాజ్, సి. హెచ్.శ్రీనివాస్ మహారాజ్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలో ఎల్ఆర్ గార్డెన్‌లో బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో జరగగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా దళితమోర్చా పనిచేయాలన్నారు. నరేంద్రమోడీ గారి ప్రభుత్వం దళితులకు, బలహీన బడుగు వర్గాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. అసెంబ్లీలోని అన్ని మండలాల్లో ఎస్సీ మోర్చా కమిటీలు పూర్తిచేసుకుని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బరుకుంట నరేంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మాజీ ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పిటిసి జానుబాయి, పదాల రాజశేఖర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, మండల అధ్యక్షులు సదాశివ్, కొడిమెల లక్ష్మణ్, కిష్టయ్య, న్యాయవాది రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఊడ్చి ఐకేపీ వీవోఏల నిరసన

ముధోల్, ప్రభాతవార్త :



ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ముధోల్ మండల కేంద్రమైన ఎంపిడివో కార్యాలయం ఎదుట వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. బుధవారం రోజు వీవోఏలు బస్టాండ్ ముందు రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వీవోఏల సంఘం అధ్యక్షులు కమిలి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదబీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యబీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలన్నారు. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం కార్యదర్శి కెర్బ, కోశాధికారి శ్రీలత, వీవోఏలు ఒమేష్, రమాదేవి, సునంద, పోశెట్టి, రాజు, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :




నిర్మల్ జిల్లా కేంద్రంలోని అనంతపేట్ గ్రామంలో బుధ వారం రోజు శ్రీ వెంకటేశ్వరుని స్వామి ప్రథమ వార్షికోత్సవం సంద ర్భంగా వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ వాడల వెంకటేశ్వరుని పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హోమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గంగాధర్, భూమన్న, బక్కన్న, సాయన్న, వినోద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వేడుకగా అంబేద్కర్ జయంతి

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండలంలోని బ్రాహ్మణగాం, విట్టోలి గ్రామాల్లో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌతమబుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా.భీంరావు అంబేద్కర్ చిత్రపటాలకు దీపదూప పూజలు నిర్వహించి పంచశీల జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్నివర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించారని వెల్లడించారు.ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణగాం సర్పంచ్ రాంరెడ్డి, విట్టోలి సర్పంచ్ సత్యగౌడ్, కాలేవార్ శంకర్, ఉప సర్పంచ్ కాలేవార్ సాయినాథ్, కాలేవార్ గౌతమ్, భీంరావు కాలేవార్, బీఆర్ఎస్ నాయకులు నాగేష్ పటేల్, విశ్వనాథ్ పటేల్, డాక్టర్ గంగాధర్, ముత్యం, గంగాధర్, నవీన్, దిగంబర్, చందర్, దళిత సంఘాల నాయకఉలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# బెల్లంపల్లిలో జనహిత అన్నపూర్ణ 170వ సారి అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 170వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని బుధవారం 170వ సారి అన్నదాన కార్యక్రమం కొరకు దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమంలో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత ముల్కాల స్వాతి రాజేష్ దంపతులు, రాజేష్ హోటల్ బెల్లంపల్లి యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి పంతంగి సంతోష్, కార్యవర్గ సభ్యులు ముక్త రాజన్న, నిచ్చకోల గురుస్వామి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికలతో ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

**-సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర్ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త





ముందస్తు ప్రణాళికలతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సింగరేణి డెరెక్టర్(ప్రాజెక్టు అండ్ ప్లానింగ్)జి. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డితో కలిసి సింగరేణి డెరెక్టర్ శ్రీరాంపూర్ ఉపరితల గని క్వారీలోని పని ప్రదేశాలను , ఉపరితల గని ప్లాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంతో పాటు సరైన సమయంలో బొగ్గు రవాణా చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులందరూ వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. తమ రోజువారి నిర్ధేశిత లక్ష్యాలు సాధించాలని, వార్షిక లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు రూపొందిచుకోవాలని గౌరవ్, సిఆర్ఆర్ఓబి కాంట్రాక్టర్ కంపెనీ ప్రతినిధులకు సూచించారు. రాబోవు వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని క్వారీలో వర్షపు నీరు నివకుండా, బొగ్గు రవాణకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్పీ ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, ఇంచార్జ్ గని మేనేజర్ ఐ.శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి సంపత్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి**

**- మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో యువకుల చేరిక**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన దాదాపు 50 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఈద్గామ్ సాయి, మహారాజు రవిల ఆధ్వర్యంలో చేరారు. మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలోకి చేరడంతో యువకులు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి యువకులందరినీ బీజేపీలోకి ఆహ్వానించారు. ఇటీవల జరిగిన స్వాగత ర్యాలీకి నిర్మల్ జిల్లా నలు మూలల నుంచి యువకులు తరలిరావడం తనకెంతో సంతోషానిచ్చిందని ఆయన తెలిపారు. ప్రతీ ఒక్కరు బీజేపీలో చేరడానికి ముందుకు వచ్చి ఉత్సాహాన్ని చూపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో నిర్మల్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిర్మల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉపకరణాల కొరకు దరఖాస్తు చేసుకోండి

**-జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

వివిధ రకాల వైకల్యం కలిగిన దివ్యాంగుల సౌకర్యం సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునికరించిన ఉపకరణాలతో పాటు సాంప్రదాయకరమైన ఉపకరణాలను అందించేందకు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికిగాను వైకల్యం కలిగి ఉన్నత విద్య అభ్యసించే వారితో పాటు నిరుద్యోగ దివ్యాంగుల సౌకర్యార్థం ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కరికి లక్షరూపాయల విలువ గల 10 త్రిచక్ర వాహనాలు, కండరాల బలహీనత, వెన్నెముక సమస్య ఉన్న ఉన్నత విద్య అభ్యసించే దివ్యాంగులకు 8బ్యాటరీ వీల్ చైర్స్, పి.హెచ్.డి చదువుతున్న శారీర వైకల్యం కలిగిన వారికి 5లాప్‌టాప్‌లు, 1డై.సి.ఎంపీ ప్లేయర్, బధిర దివ్యాంగులకు 13స్మార్ట్ ఫోన్లతో పాటు సంప్రదాయ ఉపకరణాలైన 3వీల్ చైర్లు, 19 ట్రై సైకిళ్లు, 13, చెవిటి మిషన్లు, 37సంక కర్రలు, 15 వాకింగ్ కర్రలు, 3స్మార్ట్ కేన్స్, 8టిఎల్ఎం కిట్స్ మంచిర్యాల జిల్లాకు కేటాయించడం జరిగిందని, అర్హత కలిగిన దివ్యాంగులు మే 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నాణ్యమైన బొగ్గు ఉత్పత్తితో లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో కూడి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేసి సాధించాలని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్జీ 2 జిఎం ఛాంబర్‌లో ఏరియా ముఖ్య అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే మ్యాప్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు.

# మంచిర్యాల వార్త

## బదిలీపై వెళ్తున్న ప్రాజెక్టు అధికారి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



మందమర్రి డివిజన్ ఆర్కేపి ఓసీపీ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ బదిలీపై ఆర్‌జి 2 ఓసిపి 3కి వెళ్తున్నా సందర్భంగా బుధవారం రోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అత్యున్నతమైన పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్బర్ ఆలీ, ఇప్పకాయల లింగయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సింగరేణి ఉన్నతాధికారులు

మందమర్రి, ప్రభాతవార్త



బుధవారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్(ఫైనాన్స్) అండ్(పా) బలరాం. జియం. పర్సనల్ బసవయ్య, జియం టి.ఆర్ అండ్ పిఎం కుమార్ రెడ్డి, అన్ని ఏరియా జనరల్ మేనేజర్లు పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్‌వోడి లు, ఆఫీసర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్సనల్ డిపార్ట్‌మెంట్ వివిధ పనుల గురించి వివరణ తెలుసుకున్నారు సీఎం పిఎఫ్ ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్, క్యాంటీన్ నిర్వహణ ఏరియా హాస్పిట్ నిర్వహణ, ఉద్యోగుల ట్రాన్స్ఫర్స్, ప్రమోషన్స్, క్వార్టర్స్ అలాట్మెంట్, సిపిఆర్ఎంఎస్ క్లెయిమ్స్, సిఎం పిఎఫ్, రివైజ్డ్ నామినేషన్స్ మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా పర్సనల్ హెచ్‌వోడిలు అందరూ ఏరియా పర్సనల్ డిపార్ట్మంట్ పనులను ప్రతినెల గని సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహిస్తు ఉద్యోగుల సంక్షేమం సరి చూడాలని వారన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మందమర్రి జియం. మోహన్ రెడ్డి, ఎస్‌వోటు జియం రాజేశ్వర్ రెడ్డి, పీఎం శ్యాంసుందర్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణం 12వ వార్డు కంచరబావి నుంచి మడేలయ్య గుడి వరకు డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణం పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, వార్డు కౌన్సెలర్ సురేష్‌బాబుతో కలిసి బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పనులను 1.80కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతుందని, పెద్దపల్లి అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి కెటిఆర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని రానున్న రోజుల్లో మరింత సుందరీ కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలున్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

**-ఆయిల్‌పామ్ తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షకులు డాక్టర్ బీఎన్ రావు**

**-కోసినిలో నూతన ఆయిల్‌పామ్ తోటల పరిశీలన**

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*





ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని, ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ఆకస్తి చూపాలని శాస్త్రవేత్త, ఆయిల్‌పామ్ తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షకులు డాక్టర్ బీఎన్ రావు అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఆయిల్‌పామ్ తోటలను ఆయన పరిశీలించి ఆయిల్‌పామ్ సాగు, యాజమాన్యంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయిల్‌పాం సాగుపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ తెలంగాణ రాష్ట్ర పర్యవేక్షకులు మాట్లాడుతూ రైతులు ఆయిల్‌పామ్ పంట ఒకసారి వేసుకుంటే 25 సంవత్సరాల వరకు దిగుబడి వచ్చి రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా డిమాండ్ ఉన్న ఏకైక పంట కేవలం ఆయిల్‌పామ్ మాత్రమే అని రైతులు ఆయిల్‌పామ్ పంటసాగుపై దృష్టి పెట్టాలని ఆయిల్‌పామ్ సాగుతో మంచి ఆదాయం పొందవచ్చని జిల్లాలోని రైతులు ఆయిల్‌పామ్ తోటలు ఎక్కువ విస్తీర్ణలో సాఉగ చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత అధికారులను సంప్రదించాలని అన్నారు. అనంతరం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం. వెంకటేశం రైతులకు ఉద్యాశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఆయిల్‌పాం సాగువల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీ సౌర్యం కల్పిస్తుందని ఒక మొక్క రూ. 20లభిస్తుందని అంతర పంటల సాగుకు ఎరువులు నిమిత్త ఎకరాకు రూ. 4,200 చొపనఉపన నాలుగేళ్ల వరకు రూ. 16,800 నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని వివరించారు. అర్హులైన రైతుకలు 80 నుండి 100 శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ ఉద్యాన అధికారి ఎ.జె శాంతిప్రియదర్శిని, ఆసిఫాబాద్ డివిజన్ ఉద్యాన అధికారి అబ్దుల్ నదీం ఖుద్దిసి, సర్పంచన, ఎంపిటిసి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉమా మహేశ్వర్, కాగజ్‌నగర్, పెంచికల్‌పేట్, ఆసిఫాబాద్ మండలాలలోని ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

**-జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్**

*కెరమెరి ,ప్రభాతవార్త :*



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి, లింగాపూర్ పోలీస్‌స్టేష్‌లను బుధవారం జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కెరమెరి ఎస్ఐ వెంకటేష్, లింగాపూర్ ఎస్ఐ మనోహర్‌లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లలో రోజువారిగా నమోదు అవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్, లాకప్,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూంలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిసెప్షన్ కౌంటర్‌ను సందర్శించి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం నమోదు చేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ విధుల పట్ల అంకిత భావంతో ఉండాలని, ప్రజలకు ఎళ్లవనఉపడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషిచేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పర్చాలని పేర్కొన్నారు. విజిబుల్ పోలిసింగ్‌లో భాగంగా ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్‌లో అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాల్లో మరియు ప్రజలకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, వాంకిడి సీఐ శ్రీనివాస్, జైనూర్ సీఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలలోపే మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలి

**- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే డిమాండ్**

*కెరమెరి ,ప్రభాతవార్త :*

రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలోపే గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచి అందులో మాలీలను చేర్చి మాలీలకు ఎస్టీ హోగా కల్పించి న్యాయం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే డిమాండ్ చేశారు. కెరమెరి మండల కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సంఘ సభ్యులతో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచుతూ గత అసెంబ్లీలో తీర్మాణం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపారని అందులో మాలీకులస్థులు కూడా చేర్చుకున్నట్లు ప్రకటించారని తెలిపారు. కాగా గతంలో ముస్లీం రిజర్వేషనల్ల బిల్లుతో కలిపి పంపారని ఎస్టీ రిజర్వేషన్ల బిల్లును విడిగా పంపితే ఆమోదిస్తామని కేంద్ర మంత్రులు తెలపడం జరిగింది. కాబట్టి ఇప్పుడు అలాగే పంపారు కావున ఆలస్యం చేయకుండా వెంటనే ఆమోదించి మాలీలకు ఎస్టీ హోదా కల్పించి సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ పరిధిలో ఉన్న ఎస్టీ రిజర్వేషన్ కోసం ప్రత్యేక జీవో తీసి ఈ ఎన్నికలోపు మాలీలకు ఇచ్చిన మాట ప్రకారం ఎస్టీ హోదా కల్పించాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంఘం అధ్యక్షులు శెండే నారాయణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు వడగురే విజయ్, మండల ఉపాధ్యాక్షులు ఆదేశ్యామ్‌ఊావు, సలహా సంఘం సభ్యులు శెండే సకారాం, ప్రచార కార్యదర్శి వాడై సోమ మహరాజ్, కెలి(బి) సర్పంచ్ ఆదే నారాయణ, కార్యవర్గ సభ్యులు మొహర్లే నగేష్, సీనియర్ సంఘ కార్యకర్త కోట్రంగె తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# కుష్టు రహిత సమాజానికి కృషిచేయాలి

**-రాష్ట్ర శాంపిల్ సర్వే కమ్ అసెస్‌మెంట్ బృందం అధికారి వెంకటేశ్వర చారి**

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*



కుష్టు రహిత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని రాష్ట్ర శాంపిల్ సర్వే కమ్ అసెస్‌మెంట్ బృందం, పారామెడికల్ అధికారి వెంకటేశ్వర చారి అన్నారు. గత రెండు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న జాతీయ కుష్టు నివారణ కార్యక్రము, జరుగుతున్న విధానమును, చికిత్స అందిస్తున్న విధానము సంబంధిత రికార్డులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం అధ్యక్షతన జరిగిన లెప్రసి అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర బృందం అధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ జిల్లాలో గత రెండు రోజులుగా పర్యటించి పీహెచ్‌సీలను సందర్శించి కేసుల వివరాలను సేకరించడంతో పాటు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి నియంత్రణకై ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని అన్నారు. వారి వారి పరిధిలోని అన్ని అవాసాలలో ప్రతీ అనుమానాస్పద కేసును గుర్తించి వివరాలను నమోదు చేసుకొని వారందరిని విధిగా సంబంధిత వైద్యాధికారి వద్దకు పంపించి పరీక్షలు జరిపించాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో లెప్రసీ కేసులు చాలా ఎక్కువగా ఉన్నాయని 2030 వరకు మన జిల్లా, రాష్ట్రం, దేశం కుష్టు వ్యాధి రహితంగా చేయాలని అనేది మన ధ్యేయం అని అన్నారు. ప్రతీ ఆరోగ్య కార్యకర్త ప్రాథమిక దవలోనే కేసులను గుర్తించి చికిత్స అందించినట్లయితే వందశాతం నివారణ సాధ్యమవుతుందని అన్నారు. ఎండిటి చికిత్సలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందించడం జరుగుతుందని ఇక ముందు నుండి అంకవైకల్య కేసు నమోదు అయినట్లుయితే సంబంధి సిబ్బంది బాధ్యత వహించాల్సిన అవసరం ఏర్పడుతుందని, లెప్రసి నివారణే మార్గంగా ప్రతీ ఒక్కరు విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం సభ్యులు శ్రీనిఆవస్‌రెడ్డి, జోసఫ్ మరియు సురేందర్, అని ఐజాక్, సీహెచ్ఓ కోటేశ్వర్‌రావు, అనిసుద్దీన్, హెచ్ఈఓలు, జిల్లా డిపిఎంఓ రమేష్, నౌగాం బస్తి, సర్‌సిల్క్ అర్బన్ హెల్త్ సెంటర్, కాగజ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా మేడేను ఘనంగా జరపాలి

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*



వాడవాడల మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని, సుల్తా నాబాద్ రైస్ మిల్ గుమస్తాలకు మేడే సెలవు ప్రకటించాలని కోరుతూ రైల్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రైస్‌మిల్‌లో పని చేస్తున్న గుమస్తాలు, ఆపరేటర్స్ అందరికీ మేడే రోజు సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు రైస్ మిల్ అసోసియేషన్ ఈ సందర్భంగా పేర్కొంది. మేడే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కార్మికుల హక్కుల, సౌకర్యాల కోసం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు పురం హరికిషన్, అధ్యక్షులు మాతంగి రాజమల్లు, నాయకులు జాకీర్, భగవాన్, శంకర్, బాలు, శ్రీధర్, వేగోలపు అనిల్ గౌడ్ తదితరులున్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తలమడుగు మండలంలోని మంగళవారం కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను బుధవారం వ్యవసాయాధికారులు, మండల ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని బరంపూర్, నందిగామ, సకినాపూర్, కుచ్లాపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయాధికారులు, మండల ప్రజాప్రతినిధులు పరిశీలించారు.



ఈసందర్భంగా జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడారు. వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే ఆదుకొని వారికి చేయూతనిచ్చిఅండగా నిలవాలని కోరారు. నష్టపోయిన మొత్తం వివరాలు తీసుకొని త్వరలో నష్టపరిహారం వచ్చే విధంగా అధికారులు చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో డీఏఓ పుల్లయ్య, ఏడీఏ రమేశ్, మండల వ్యవసాయాధికారి మహేందర్, ఏఈఓ మాజీ జడ్పీటీసీ బాబాన్న, స్థానిక సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జడ్పీ చైర్మన్‌కు వినతి

**ఉట్నూర్, ప్రభాతవార్త:**

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని జడ్పీ చైర్మన్‌కు వినతి పత్రాన్ని డివిజన్ పంచాయతీ కార్యదర్శులు అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని విన్నవించారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ నాలుగేండ్లుగా కాంట్రాక్ట్ పద్ధతితో పనులను చేయడం జరుగుతుందన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని, ఎల్లుండి నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హితేశ్, ప్రవీణ్, రంజిత్, అనురాగ్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

# 10వ రోజుకు చేరిన ఐకేపీల నిరవధిక సమ్మె

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏలు చీపురుతో ఊడుస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఐకేపీ వీఓఏ మాట్లాడుతూ ఐకేపీ ప్రాజెక్టులో గత ఇరువై సంవత్సరాల నుంచి చాలీచాలని



వేతనాలతో పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. సమ్మె నిర్వహిసూ పది రోజులు అయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటకైనా రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో కొట్నాక్ బారిక్‌రావు, ఉపాధ్యక్షులు, రాందాస్, వినోద్, ప్రహ్లాద్, భారత్, జానకి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత





**బోథ్, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి ఓ ముస్లిం యువకుడు సోహెల్‌కి చెందిన కూల్ డ్రింగ్ దుకాణం షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. దీంతో రోడ్డున పడ్డ యువకుడు ఏమి చేయాలో పాలుపోక దిక్కులు చూస్తూ సాయం కోసం ఎదురు చూస్తూ ఉండిపోయాడు. ఈవిషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ తుల శ్రీనివాస్ నష్టపోయిన యువకుడికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. అధికారులతో మాట్లాడి త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తానన్నారు. వీరితో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ ఉన్నారు.

**సోహెల్‌కు సర్పంచ్ సాయం...**

మండల కేంద్రానికి చెందిన సోహెల్ అనే యువకుడి శీతల పానీయాల దుకాణం విద్యుద్ఘాతంతో పూర్తిగా కాలిపోయింది. ఈవిషయం తెలుసుకున్న సర్పంచ్ బుధవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి తన వంతు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

# కుమారుని జన్మదిన సందర్భంగా రక్తదానం

**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలోని దీపాయిగూడ గ్రామ ఎంపీటీసీ లోక కరుణాకర్‌రెడ్డి తన కొడుకు స్నేహిత్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదిలాబాద్‌లోని కళావతి వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈసందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడారు. నా కుమారుని పుట్టిన రోజు పురస్కరించుకొని సమాజానికి ఉపయోపడే కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో ఆలోచిస్తున్న వేల ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జానుబాయి అనే మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం ఉందని మిత్రుని ద్వారా సమాచారం అందడంతో వెంటనే వెళ్లి రక్తదానం చేయడం జరిగిందన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదుకున్నందుకు జాను



బాయి కుటుంబ సభ్యులు కరుణాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# బేల బంద్ విజయవంతం

**బేల, ప్రభాతవార్త:**

మండలంలోని ఆదివాసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు విజయవంతమైంది. ఈసందర్భంగా మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించారు. బుధవారం వారసంత కావడంతో కిటకిటలాడాల్సిన బంద్‌తో మూగబోయింది. ఉదయాన్నే ఆదివాసీ సంఘాల నాయకులు మండలానికి చేరుకొని దుకాణ సముదాయాలను బంద్ చేయించారు. ఈ బంద్‌లో అన్ని వ్యాపార సంస్థలు బంద్‌ను పాటించాయి. ఈ బంద్‌కు సహకరించిన వ్యాపారులకు ఆదివాసీ సంఘం మండల అధ్యక్షులు ఆడే శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా ఎన్నికలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆదిలాబాద్ జిల్లా ఎన్నికలు ఆ సంఘం సభ్యులు జిల్లా కేంద్రంలోని బుధవారం నిర్వహించారు. ఎన్నికలు ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపు కుంటారు. విశ్వబ్రాహ్మణ అధ్యక్షులుగా సామాన్ పెల్లి నర్సిములు, ప్రధాన కార్యదర్శిగా మాసార స్వామి, కోశాధికారిగా కొత్తపల్లి దశరథ్‌లను భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈఎన్నికలను శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించడంలో ఎన్నికల ప్రధాన అధికారి మారాజు సుదర్శన్‌చారి ఎన్నికల అధికారి కొక్కొండ రాధాకృష్ణ, ఎన్నికల పరిశీలకులు ఆకోజ్ కిషన్‌చారి పాల్గొన్నారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సహకారాలు మా అందరికీ అందించాలని నూతన అధ్యక్షులు తెలిపారు. అదేవిధంగా అందరూ కలిసికట్టుగా సంఘాన్ని బలోపేతం చేసి సంఘంలోని ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**



మండల కేంద్రంతో పాటు కుంటాల(కె) గ్రామంలో మంగళవారం కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న జొన్నపంటను బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆదిలాబాద్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, బోథ్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ స్వామి పరిశీలించారు. ఈసందర్భంగా బోథ్ ఏడీఏ శ్రీధర్ స్వామి మాట్లాడారు. ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నరు. కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వారితో పాటు మండల వ్యవసాయ అధికారి భాస్కర్, శాస్త్రవేత్తలు శివచరణ్, రఘువీర్, ఏఈఓ జైపాల్, గ్రామ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



తలమడుగు మండలంలోని బరంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో పదో తరగతి చదువుకున్న 2005-2006 బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా 16 ఏళ్ల తర్వాత మళ్లీ విద్యార్థులంతా ఒక్కటై ఒకరికి ఒకరు సంతోషాలను వ్యక్తం చేసుకున్నారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బరంపూర్ గ్రామ పెద్ద ముడుపు కేదారేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఈ రోజు ఈ పాఠశాలలో కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులతో ఆరో తరగతి జ్ఞాపకాలు మళ్లీ నెమరు వేసుకున్నారు. ఎన్ని నెలల తర్వాత కలుసుకొని ఒకరినొకరు సంతోషాలు వ్యక్తం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆనాటి హెడ్‌మాస్టర్ ఆదినారాయణ, ముఖ్యఅతిథి కేదారేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నారాయణ, ఆధినాథ్ రవి, రాములు, విద్యార్థులు మావురపు రవి, శశికాంత్, ప్రశాంత్, రవితేజ, మహేందర్, రాధిక, రాజమణి పాల్గొన్నారు.

# సేంద్రీయ ఆహార పదార్థాల వినియోగం ద్వారా ఆరోగ్య రక్షణ

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగు చేసి పండించిన వ్యవసాయ ఉత్పత్తులు వినియోగించి ఆరోగ్యాన్ని రక్షంచుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు మామిడి మేళ సదస్సు గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసర ప్రాంత సేంద్రియ వ్యవసాయ దారులు, సేంద్రియ ఉత్పత్తులను ప్రదర్శించడం, సేంద్రియ ఉత్పత్తుల ఆహర పదార్థాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈసదస్సు ద్వారా సేంద్రియ ఉత్పత్తులపై అవగాహన కలిగించుకొని వినియోగించడం ద్వారా ఆరోగ్యం రక్షించు కోవచ్చని తెలిపారు. ప్రజల వినియోగం పెరిగిన కొద్ది సేంద్రియ వ్యవసాయ దారుల ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించి ఎక్కువ మొత్తంలో పండించే అవకాశం ఉంటుందని, భూమి కూడా తన సారాన్ని కోల్పోకుండా ఉండి రైతుకు ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ నెల 30, మే 1 తేదీలలో జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 9గంటల వరకు రెండు రోజులు అవగాహన సదస్సు, మేళ నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సులో 300వందల మంది సేంద్రియ వ్యవసాయ దారుల రైతులు, ఉత్పత్తులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గోనె శ్యామ్‌సుందర్ రావు, బొడ్డు శంకర్, పెద్దపల్లి తిరుపతి, శ్రీనివాస్ రావు, అత్తి సరోజ, కంకణాల భాస్కర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాలం.. ఆతలాకుతలం..!

**-విరిగిన విద్యుత్ స్తంభాలు**

**-కేంద్రాల్లో కొట్టుకుపోయిన వరి ధాన్యం**

**-రాళ్ల వానలతో నేలరాలిన ధాన్యం గింజలు**


**-రాలిన మామిడి కాయలు**

**-పంట నష్టం అంచనా వేయని అధికారులు**

**-పంటల పరిశీలనతో రైతులకు ఊరట కలిగేనా**

కోనరావుపేట,ప్రభాతవార్త





ఆకాల వానలు రైతాంగాన్ని ఆతలాకుతలం చేసింది. రైతులు ఆరుగాలం శ్రమించి, పండించిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి ప్రకోపానికి గురిఅవుతున్నారు.ఆకాల వానల రూపంలో పంటలన్ని నాశనం చేయడంతో రైతులకు కన్నీళ్లే మిగిల్చాయి. నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు అంచనాలు వేయకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులు మాత్రం పంటల పరిశీలనలు చేసిన రైతులను అదుకునేవారే కరువయ్యారు. గతంలో వరి పంటలు నష్టపోయినప్పటికి పరిహారం కోసం ఇప్పటికి రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ యేడాది సైతం పంటలు నష్టపోయిన రైతులు కూడా ఎదురు చూపులు తప్పడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న కడగండ్ల వానలతో పంటలన్నీ నష్టపోయాయి. బావుసాయిపేట, వట్టిమల్ల, గోవిందరావుపేట, మరిమడ్ల, నిమ్మపల్లి, శివంగాళపల్లిలో ఆకాల వానలతో వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు, మామిడి కాయలు సైతం నేలరాలాయి. కోళ్లఫారాలు, పూరి గుడిసెల్లో నివసించే వారికి ఈదురు గాలులకు పూర్తిగా కొట్టుకుపోయాయి. గతంలో కంటే ఈ యేడాది భారీగా పంటలు నష్టపోయాయి. పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికి, అలస్యంగా ప్రారంభం కావడంతో ధాన్యం గింజలు సైతం వానలకు కొట్టుకుపోయాయి. కేంద్రాల్లో వరి కుప్పల పైనా కప్పేందుకు కవర్లు లేకపోవడంతో రైతులు అవస్థలు పడ్డారు.తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు బహిరంగా వాఖ్యలు చేస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో సాధ్యం కావడం లేదు. అదేవిధంగా ఈ యేడాది ఆశించినంతగా దిగుబడులు రాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన స్వామి ఏకంగా పంట కాస్త వానలకు ధ్వంసం కావడంతో మనోవేదనకు గురై,గుండెపోటుతో మృతి చెందిన సంఘటన పలువురిని కలిసివేసింది. ప్రతియేటా ప్రకృతి కోపానికి రైతులు నష్టపోకుండా ఉండలేక ‘పోతున్నారు. కానీ నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం మీ నమేషాలు లెక్కిస్తుంది. కేంద్రానికి తెచ్చిన ధాన్యంను కొనుగోలు చేసేందుకు మిల్లర్లు కోర్రీలు పెట్టడంతో ఆవిధంగా కూడా రైతులు నష్టపోయే పరిస్థితి దాపురించింది. నిలుస్తున్నాయి. ఇప్పట ‘కైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఆకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# ముదిరాజ్‌లకు 20 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలి

**-ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి 20 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్‌అధ్యక్షుడు ఉస్తెం శ్రీ నివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 40శాతం ఉన్నప్పటికీ సీట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత కల్పించక పోవడం పట్ల అభ్యంతరం వక్తం చేశారు. తమ ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం తమ సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఉస్తెం శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను, ఉన్నత స్థితిలో ఉన్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తదుపరి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజేశం ముదిరాజ్‌ను నియమించి, నియామకపు ఉత్తర్వులు



అందజేశారు. సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న, జిల్లా అధ్యక్షురాలు బండి రమాదేవి, నాయకులు పిడుగు క్రిష్ణ, ఎర్రం రాజు, కారుపాకల రమేష్, ఎర్రం లక్ష్మణ్, కందుల ఉదయ్ కుమార్, సేగర్ల రమేష్, బండి శ్రీనివాస్, శ్రీనివాస్ తదిత రులున్నారు.

# భర్త ఇంటి ముందుభార్య బైఠాయింపు

**-ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు పరారు**

**-రెండు రోజులు బైఠాయించిన బాధితురాలు**

**-వివాహం చేసుకోని మొహం చాటేసిన భర్త**

**-సఖీ కేంద్రానికి తరలించిన పోలీసులు**

**-న్యాయం చేయాలంటూ బాధితురాలు వేడుకోలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



మూడేళ్లుగా ప్రేమిస్తున్నాని అమ్మాయి వెంటపడి సంప్రదాయ బద్ధంగా చర్చిలో రిజిష్టర్ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు రాష్ట్ర రాజధానిలో సజావుగా కాపురం చేసి, ఆరు నెలల క్రితం అమ్మాయి తల్లి గారి ఇంటికి పంపించాడు. అత్తారింటికి కాపురంకు తీసుకవెళ్లాలని భర్త పై ఒత్తిడి చేయడంతో కనిపించకుండా మొహం చాటేశాడు. గత్యంతరం లేక తన కాపురం చక్కదిద్దుకునేందుకు బాధితురాలు తన భర్త ఇంటి ముందు బైఠాయించిన ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది.బాధితురాలు కథనం ప్రకారం.. గంభీరావుపేటకు చెందిన దోసెల లత, నిజామాబాద్ గ్రామానికి చెందిన బావ వరుస అయ్యే సుదమల్ల ప్రవీణ్‌కుమార్‌లు మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. తమ వివాహనికి పెద్దలు అడ్డురావడంతో యేడాది క్రితం నర్మాలలోని చర్చిలో సంప్రదాయ బద్ధంగా రిజిష్టర్ వివాహం చేసుకున్నారు. అనంతరం వారి కొత్త కాపురం హైదరాబాదలో ఆరునెలలు సజావుగా సాగింది. లతను తన తల్లిగారి ఇల్లు గంభీరావుపేటలో ప్రవీణ్‌కుమార్ వదిలిపెట్టారు. కాగా పెండ్లి అయిన విషయం తెలుసుకున్న లత కుటుంబ సభ్యులు ప్రవీణ్‌కుమార్ తల్లిదండ్రులతో కలిసి మాట్లాడినప్పటికి ఫలితం లేకుండా పోయింది. పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా, కౌన్సిలింగ్ చేసినప్పటికి ప్రవీణ్‌కుమార్‌లో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో లత కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి మంగళవారం నిజామాబాద్‌లో కులపెద్దలను ఆశ్రయించింది. వారి చెప్పిన వినకపోవడంతో తప్పని పరిస్థితిలో లత తన భర్త ఇంటి ముందు బైఠాయించడంతో అత్తమామ, భర్త ఇంటికి తాళం వేసి పరారయ్యారు.బుధవారం విషయం తెలుసుకున్న పోలీసులు జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా లత మాట్లాడుతూ తన భర్త ప్రవీణ్‌కుమార్ కట్నాకానుకలు తెవాలని వేధించే వాడని, తనకు అంతస్థోమత లేకపోవడంతో తనను వదిలించుకోని మరో వివాహనికి సిద్ధమైతున్నట్లు తెలిసిందన్నారు. తనకు న్యాయం చేసి అధికారులు అదుకోవాలని లత వేడుకుంది. కాగా రెండు రోజుల పాట భర్త ఇంటిముందు భార్య బైఠాయించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్26, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం, చెట్లముప్పారం గ్రామాలలో ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు అధికారులను కోరారు. ఈ రబి సీజన్‌లో అధిక విస్తీర్ణంలో వరి సాగుచేశారని, యంత్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించారు. గత మూడు,నాలుగు రోజుల నుండి అకాల వర్షాలు కురుస్తున్నాయని, రాత్రింబవళ్లు కాపాల కాయాల్సి వస్తున్నా అధికారులేవరు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చకపోవడంతో ధాన్యం వర్షాలకు తడిసిపోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వాపోతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మండలంలోని రైతులు చంద్రయ్య, దర్గయ్య, చంద్రమౌళి, ధర్మయ్య, వెంకన్న తదితరులు కోరుతున్నారు.

# ఓటర్ల జాబితా స్పష్టంగా రూపొందించాలి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

మొదటిపేజి తరువాయి : జూన్ నెలలో ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్ల ఎఫ్.ఎల్.సి నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వారికి సమక్షంలో వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి పూర్తి చేయాలని, ఎఫ్.ఎల్.సి నిర్వహణకు అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి శిక్షకుల నియామక ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి స్పష్టమైన జాబితా తయారు చేయాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినెట్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 1నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరి ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హులైన వారి వివరాలతో ఓటరుగా నమోదు చేయాలని తెలిపారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కొరకు నోడల్ అధికారిని నియమించి ప్రక్రియ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ.ఆర్.ఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరోసారి తనిఖీ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 17వేల 687 మంది ఓటర్ల వివరాలు జాబితా 17వేల 687 మంది ఓటర్ల వివరాలు జాబితా నుండి తొలగించబడ్డాయని, ఈ వివరాలను మరోకసారి పరిశీలిస్తామని తెలిపారు. ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి అర్హులైన వారి వివరాలు జాబితాలో ఉండే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్.డి.ఓ.లు తహసిల్దార్లు ప్రత్యేకగా పరిశీలించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో అర్హులైన వారికి ఓటరు హక్కులు కల్పించాలని, ఓటరు జాబితా నుండి తొలగించిన పేర్ల వివరాలు మరోకసారి పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పత్రాలను తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఆరన.డి.ఓ.లు వేణు, శ్యామలాదేవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీ బి. శ్రీరాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని
## రహదారిపై యువకుల రాస్తారోకో

**బోథ్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కోరమండల్ ఎదుట రహదారిపై బోథ్ మండల యువకులు పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. రోడ్డు పై బైఠాయించిన ఫైర్ స్టేషష్ మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడారు. కాలం మారుతున్న కొద్ది పాలించే రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ మండలంలో అభివృద్ధి జరగడం లేదన్నారు. ఆయా సభల్లో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడంలో బోథ్ నియోజకవర్గం ముందు వరుసలో ఉందని చెప్పిన నాయకులు ఒక్క ఫైర్ స్టేషన్‌ను తెప్పించడంలో ఎందుకు వెనుకకు వస్తున్నారని యువకులు వాపోతున్నారు.వేసవి కాలం వచ్చిందంటే మండలంలో ఎక్కడో ఒక చోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే వస్తున్నాయని తెలిపారు. ప్రమాదాల్లో ఇల్లు దగ్ధమై రోడ్డున పడ్డ కుటుంబాలను పరామర్శించడానికి చేయూతను ఇవ్వడానికి ముందుకు వస్తున్న నాయకులు ఫైట్ స్టేషన్‌ను తెప్పించే ప్రయత్నం ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. ఫైర్‌స్టేషన్ గురించి ఎమ్మెల్యే పలుసార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తొందర్లోనే ఫైర్ స్టేషన్ మండలానికి మంజూరు కాబోతుందని చెప్పడమే తప్ప అది వచ్చింది లేదన్నారు.బోథ్ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ఆయా పార్టీల నాయకులు, యువకులు ఉద్యమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఇకనైనా బోథ్ అభివృద్ధికి ఏ నాయకుడు సహకరించకున్నా వచ్చే ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులు

**ముధోల్, ప్రభాతవార్త :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. తానూర్ మండలంలోని బోల్సా గ్రామంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌతమబుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేసి పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మహనీయుల జీవిత చరిత్రను ప్రతీ ఒక్కరూ చదవాలని పేర్కొన్నారు.

## పోలీసు సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సీపీఆర్ ట్రైనింగ్ అధికారి, మెడికల్ ఆఫీసర్ డా.ఆకాష్ గడ్పాలే ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి బుధవారం రోజు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుండెపోటుకు గురైనప్పుడు సీపీఆర్ ఎలా చేయాలో చెప్పారు. సీపీఆర్ చేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం సీహెచ్‌ఓ నవ్యశ్రీ సీపీఆర్‌పై డెమో చేసి చూయించారు. లైఫ్ సేవింగ్ మేలకువలు, సీసీఆర్ చేసేటప్పుడు చేయాల్సినవి, చేయకూడనివి, తరచుగా తలెత్తే సందేహాలు, సీపీఆర్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ వినోద్ రెడ్డి, ట్రిపుల్ ఐటీ ఎస్సై రోహిణి, ఏఎస్సై సుదర్శన్ బౌద్ద, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు ప్రారంభించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
### - ఏబీవీపీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలో అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నగర కార్యదర్శి జశ్వంత్ అన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు బుధవారం రోజు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీంధర్‌రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జశ్వంత్ మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించి, అడ్మిషన్ల కోసం విద్యార్థులను ప్రచారంలో వాడుతున్న పాఠశాలలపై వెటనే చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులను, వారి తల్లితండ్రులను అడ్మిషన్ల పేరుతో వేధిస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శశి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ బదావత్ సంతోష్

**దండేపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని తాళ్లపేట, మామిడిపల్లిలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరిపంట, మామిడితోటలను బుధవారం కలెక్టర్ బదావత్ సంతోష్ పరిశీలించారు. అనంతరం లింగాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని రైతుల ఎవరు అధైర్యపడొద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వెంట వెంట కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసకువచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ హనుమంతరావు, మాజీ ఎంపీపీ ఆకుల రాజేందర్, తాళ్లపేట ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పైపులైను పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

**దండేపల్లి, ప్రభాతవార్త**



దండేపల్లి మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఎత్తిపోతల పథకం నూతన పైప్‌లైన్ పనులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ తరచూ పైపులు లీక్ అవడంతో ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకుపోగా స్పందించి నూతన పైప్‌లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం గూడెం లిఫ్ట్ అధికారులతో మాట్లాడుతూ పైప్‌లైన్ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి విజిత్ కుమార్, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, మండల పార్టీ అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, లక్షెట్టిపేట బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు చుంచు చిన్నయ్య, గూడెం సహకార సంఘం అధ్యక్షులు బెడద సురేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు మంత్రి ఆర్థిక సహాయం అందజేత

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ పట్టణంలోని గాజుల్‌పేట్‌లో ఇటీవల ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇళ్లు దగ్ధమైన విషయం తెలిసిందే. అయితే బుధవారం రోజు బాధిత కుటుంబాలకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ జరిగి రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.95 వేల నష్టపరిహారాన్ని అందిస్తామని తెలిపారు. ఆందోళన చెందవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.